

ఫిబ్రవరి 14, 2023 మంగళవారం ఈ - దినపత్రిక

# కమలదళం

ఆంధ్రప్రదేశ్



## దేశవ్యాప్తంగా స్పిరిట్యువల్ టూరిజం అభివృద్ధి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రంలో మంగళవారం పర్యటించారు. విజయ వాడ నుండి ఉదయం 10 గం. అమరావతి చేరుకుని అమరలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఇక్కడే పర్యాటక శాఖ అధ్వర్యంలో స్వదేశీ దర్శన్ పథకం కింద నిర్మించిన ధ్యాన బుద్ధ ప్రాజెక్టును కిషన్‌రెడ్డి ప్రారంభిం చారు. అక్కడ నుండి తిరిగి విజయవాడ చేరుకుని మధ్యాహ్నం 3గం. లకు విజయవాడ రైల్వే స్టేషన్‌కు చేరుకుని విజయవాడ ధర్మవరం మచిలీ పట్నం ట్రైయిన్ అధికారికంగా ప్రారంభించారు. సాయంత్రం 4గం. కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. సాయం త్రం 6గం.లకు పాలిటెక్నిక్ కళాశాలలో బుక్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ ఏ20 తెలుగు వెర్షన్ పుస్తకం కేంద్ర మంత్రి ఆవిష్కరించారు.

వార్త 2 వ పేజీలో....



- స్వదేశీ దర్శన్ పథకం కింద రూ.7 వేల కోట్లు ఖర్చు
- స్వదేశీ దర్శన్ స్కీంలో కడప గండికోట, అరకు, లంబసింగి ప్రాంతాలను అభివృద్ధి
- మోడీ వచ్చాక 169 దేవాలయాలను అభివృద్ధి చేసారు.
- కాకినాడ వైల్డ్ లైఫ్ సెంచరీ, బుడమేరు, యశ్వాపం, మైపాడ్ బీచ్, బౌద్ధమత సర్క్యూట్, అమరావతి ప్రాంతాల అభివృద్ధి
- అమర లింగేశ్వర ఆలయానికి 27.7 కోట్లు
- నేషనల్ ఆర్కియాలజీ చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



ధర్మవరం - మచిలీపట్నం రైలును ప్రారంభిస్తున్న మంత్రి జి.కిషన్‌రెడ్డి వివరాలు 3 వ పేజీలో



మాజీ కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్‌కు సాదర స్వాగతం

# దేశవ్యాప్తంగా స్పిరిట్యువల్ టూరిజం అభివృద్ధి

## అమరావతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



స్పిరిట్యువల్ టూరిజాన్ని దేశవ్యాప్తంగా అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీకిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అమరావతి లోని పర్యాటక శాఖ అధ్వర్యంలో స్వదేశీ దర్శన్ పథకం కింద నిర్మించిన ధ్యాన బుద్ధ ప్రాజెక్టును కిషన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన ఇలా మాట్లాడారు. బౌద్ధమతం, సిక్కిజం, జైనిజం, హిందూయిజం నాలుగు మతాలు భారతదేశం పుట్టినిల్లు. దేశవ్యాప్తంగా స్పిరిచ్యువల్ టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నాం. స్వదేశీ దర్శన్ కింద 7 కోట్లు ఖర్చు చేస్తున్నాం. దేశంలో 50 పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రినిర్మలా సీతాం బడ్జట్ లో



ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. అమరావతి లింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి 27.7 కోట్లు మంజూరు చేసాం. స్వదేశీ దర్శన్ కింద 141 కోట్లు ఏపీకి ఇవ్వడం జరిగింది. ఏపీ టూరిజంశాఖ ద్వారా ఈ అభివృద్ధి



నడుస్తోంది. ఎప్పుడూ లేనివిధంగా శ్రీనగర్ లో ఈ ఏడాది ఎక్కువ మంది టూరిస్టులు వచ్చారు. జీ20 భారత్ లో జరుగుతుంది. 29 దేశాల నుండి అన్ని శాఖల మంత్రులు, అధికారులు రాబోతున్నారు. 250 సమావేశాలు 56 నగరాల్లో జరగబోతున్నాయి, లక్షల్ల మంది డెలిగేట్స్ రాబోతున్నారు. వారందరికీ మన సంస్కృతి, సాంప్రదాయాలు తెలిసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. స్వదేశీ దర్శన్ స్కీంలో కడప గండికోట, అరకు, లంబసింగి ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ట్రైబల్ మ్యూజియాన్ని అభివృద్ధి చూస్తున్నాం.

చేయడానికి సహాయం అందిస్తాం. స్వాతంత్ర్య వచ్చినప్పుడు నుండి 2014 వరకు దేశం నుండి అక్రమంగా తరలించిన వాటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం. 13 అర్టికులేస్ ని తీసుకొచ్చాం, 269 అర్టికులేస్ తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. దేశప్రధాని మోడీ వల్ల టూరిజం మరింత అభివృద్ధి చెందుతోంది. ఏపీలో విద్యాశాఖలో యూవర్ టూరిజాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. టూరిజం ప్రాంతాలలో పిల్లలకు చూపించడం ద్వారా చరిత్రపై పిల్లలకు మరింత



చెప్పారు. నాగార్జున కొండను అభివృద్ధి చేసే దిశగా చూస్తున్నాం. కాకినాడ వైల్డ్ లైఫ్ సెంచరీ, బుదమేరు, యత్నానం, బైపాడ్ బీచ్, బౌద్ధమత సర్క్యూట్, అమరావతి పనులు కేంద్రం చేయిస్తుంది. కరోనా కారణంగా దేశవ్యాప్తంగా టూరిజం శాఖ తీవ్రనష్టాలు వచ్చాయి. అదృష్టవశాత్తు 2022 నుండి టూరిజం అభివృద్ధి పథంలో





విశాఖ నుండి అరకు వరకు అభివృద్ధి కేంద్రం చేస్తోంది. అద్దాలతో కూడిన ట్రైన్ ఏర్పాటు చేశాం. అమరావతిని స్మార్ట్ సిటీగా కేంద్రం ప్రకటించింది, 500 కోట్లు కేంద్రం కేటాయించింది. సింహాచలం, అరుణాచలం దేవాలయాలను ఈ ఏడాది అభివృద్ధి చేస్తాం. నెల్లూరు వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ఈ ఏడాది అభివృద్ధి

అవగాహన పెరుగుతుంది. మోడీ వచ్చిన తరువాత 169 దేవాలయాలను అభివృద్ధి చేసారు. అయోధ్య దగ్గర నుండి కాశీ మొదలు, ఉజ్జాయినీ మహంకాళీ అమ్మవారి ఆలయం వరకు అభివృద్ధి చేస్తూ వచ్చాం. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సోమువీర్రాజు గారు సమావేశంలో హాజరయ్యారు.

# రైల్వేల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి





- ధర్మవరం - విజయవాడ ఎక్స్ ప్రెస్ రైలును మచిలీపట్నం వరకు పొడిగింపు
- విజయవాడ రైల్వే స్టేషన్ లో జెండా ఊపి రైలును ప్రారంభించిన కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

రైల్వేల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముందుగా విజయవాడ రైల్వేస్టేషన్‌లో ధర్మవరం - విజయవాడ ఎక్స్ ప్రెస్ రైలును మచిలీ పట్నం వరకు జెండా ఊపి పొడిగించారు. అనంతరం రైల్వే స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన ఇలా అన్నారు. ...కంలో ప్రయాణికులు, గూడ్స్ ...లో రైల్వే శాఖ కీలక పాత్ర ...ది. రైల్వేలు ఉన్న వద్ద పెట్టుబడు... షిప్‌లు వస్తాయి. ఆధునిక ... తో వేగవంతమైన రైళ్ల ప్రవేశ ... చర్యలు. కొత్తలైన్లు, ఎలక్ట్రిఫికేషన్ , ...ంగ్ పనులు ఉభయ రాష్ట్రాలలో ... జరుగుతున్నాయి. భేదాభిప్రాయా లు లేకుండా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేసేలా కేంద్రం పనిచేస్తుంది. 8600వేల కోట్లు ఆంధ్ర రాష్ట్రంలో రైళ్ల అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. మోదీ హయాంలో ఏపీలో 800 కి.మి డబ్లింగ్ ట్రిప్లింగ్ పనులు చేశారు. పలు పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం కేంద్రం బడ్జెట్ లో నిధులు కేటాయించారు. విజయవాడ - షిరిడి ఎక్స్ ప్రెస్ రైలును మచిలీపట్నం వరకు పొడిగిస్తాం. విజయవాడ - హుబ్లీ ఎక్స్ ప్రెస్ రైలును నర్సాపురం



వరకు పొడిగిస్తాం. నంద్యాల కడప ఎక్స్ ప్రెస్ రైలును రేణిగుంట వరకు పొడిగిస్తాం. విశాఖ పట్నం - కాచిగూడ - రైలును మహబూబ్ నగర్ వరకు పొడిగిస్తాం.

విశాఖ - విజయవాడ ఎక్స్ ప్రెస్ రైలును గుంటూరు వరకు పొడిగిస్తాం.

సికింద్రాబాద్ - తిరుపతి కి వందేభారత్ రైలు త్వరలో వచ్చే అవకాశం. టూరిజం అభివృద్ధి కోసం విశాఖ - అరకు వరకు అద్దాల కోచ్ లతో కూడిన రైలును వేశాం .ఎయిర్ పోర్టు లాగా విజయవాడ రైలు స్టేషన్ ను అభివృద్ధి చేస్తాం . డీపీఆర్ సిద్ధం అయ్యాక విజయవాడ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి పనులు చేపడతాం. హైదరాబాద్‌కు రైళ్లలో వచ్చే ఆంధ్రులకు సౌకర్యం కోసం నగర శివారు చర్లపల్లి వద్ద న్యూ రైల్వే టర్మినల్ కడతాం. దేశవ్యాప్తంగా వచ్చే డిసెంబర్ లోపు వంద వందేభారత్ రైళ్లను నడపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సోమువీర్రాజు తొలి... ప్రసంగం లో ప్రధానమంత్రి నరేంద్ర ... రైల్వే అభివృద్ధి కి చేస్తున్న కృషిని



వివరించారు. రాయలసీమ కు రైళ్ల సంఖ్య పెరిగిన వివరాలను సోము ప్రస్తావించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్య నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు




♣♣♣